

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 120 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 6 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



### పాలకులే నెగెటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే
## అభివృద్ధి ఎలా సాధ్యం

- రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదు
- మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది
- ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది
- కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది'

హైదరాబాద్

రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచే యడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. - మిగతా3లో

# విద్యాశాఖలో నూతన సంస్కరణలు

- పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే..
- తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏళ్లుగా టీచర్ల నియామకం చేపట్టలేదని
- గత పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదు
- విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలి
- కార్పొరేట్ విద్య కంటే సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ విద్య కంటే సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. టీచర్స్ డే సందర్భంగా శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. విద్యా రంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో - మిగతా3లో



## భారత్‌కు దూరమయ్యాం!

- "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా"
- ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు
- ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనేది అమెరికాలోచర్చ



## అవి తప్పుదారి పట్టించేవి

- పీటర్ నవారో వ్యాఖ్యలపై మండిపడిన భారత్
- "ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి
- మన ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలు ఇందులో ఉన్నాయి"
- పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు సాగుతాయి
- అలస్కాలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు ఇందుకు నిదర్శనం

## కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు

- 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి.
- మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా-భారత్‌ను దగ్గర చేశాయి
- ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్-అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ





## మోదీ సర్కార్ మెగా డిఫెన్స్ ప్లాన్ రెడీ

- న్యూక్లియర్ వార్ షిప్స్, హైపర్ సోనిక్ మిస్సైల్స్, లేజర్, రోబోటిక్స్, ఏఐ ఆయుధాలతో భారీ ప్రణాళిక సిద్ధం
- నౌక దళం కోసం సరికొత్త ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం మోదీ ప్రభుత్వం అతిపెద్ద రక్షణ అభివృద్ధి ప్రణాళిక

### రాజ్‌గోపాల్‌రెడ్డి విషయంలో
## కొంత కన్ఫ్యూజన్



- పార్టీలో బ్రేకులే కాదు సడెన్ బ్రేకులు కూడా ఉంటాయి
- సీబీఐతో కాకుండా రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయిస్తే బద్నాం చేసేవారు
- సీబీఐ కంటే మరో మార్గం కనిపించడం లేదు
- ఆ దర్యాప్తు సంస్థలోనూ అనేక లొసుగులు ఉన్నాయి.


# ఫలించిన ప్రభుత్వ ప్రయత్నం



- తెలంగాణకు యూరియా రాక..
- యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ
- వచ్చే 20 రోజులు.. రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున రాష్ట్రానికి సరఫరా
- మరో 9039 మెట్రిక్ టన్నులు యూరియా వస్తుంది
- రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుంది

హైదరాబాద్

తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వం చెప్పిన గుడ్ న్యూస్‌తో ఎట్టకేలకు రైతలకు యూరియా కష్టాలు తీరనున్నట్లు కనిపిస్తున్నాయి. యూరియాపై ప్రభుత్వం చేసిని కసరత్తుకు ప్రతిఫలంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియాను సరఫరా చేసింది. శుక్రవారం రాష్ట్రానికి 11, 181 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా - మిగతా3లో



## వందే భారత్ స్లీపర్ వర్షెన్ వచ్చేస్తోంది

- ఈ నెలాఖరికి పట్టాలెక్కనున్న తొలి రైలు
- ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వందే భారత్‌లో స్లీపర్ వెర్షన్‌ను తీసుకువస్తున్న విషయం తెలిసిందే.
- ఈనెల చివరి నాటికి దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి

# వెళ్లి రావయ్యా..గణపయ్య





**ఉత్సాహంగా జల్ పల్లి చెరువులో గణేష్ నిమజ్జనం..**
**సీఐ రాఘవేందర్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసుల పటిష్ట బందోబస్తు..**
**సీసీ కెమెరాలతో నిరంతర నిఘా..**

**జల్ పల్లి,సెప్టెంబర్05(సూర్యరేఖ)** జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు.. గణపతి బొప్పా మోరియా అంటూ నామ స్మరణలతో యువతీ యువకుల ఆట పాటల నడుమ జల్ పల్లి పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనాలు ఆనందంగా నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి గ్రామం శ్రీరామకాలనీ,మామిడిపల్లి,పహాడీ షరీఫ్, లక్ష్మీగూడ,తదితర ప్రాంతాల వినాయక విగ్రహాలను తొమ్మిది రోజులు ఎంతో నిష్టగా,భక్తి శ్రద్ధలతో పూజించిన భక్తులు గురువారం జల్ పల్లి చెరువులో నిమజ్జనాలకు తరలించారు.వాడవాడల కొలువుదీరిన గణనాథులకు మండపాల కమిటీ సభ్యులు,ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక వాహనాల్లో ఊరేగింపు నిర్వహించారు.దారి పొడవునా గణనాథుల శోభాయాత్రలతో సందడి నెలకొంది.ఎక్కడ చూసిన డప్పుల దరువు,డిజేల హోరుతో చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యాలు చేశారు.జల్ పల్లి పెద్ద చెరువు సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి,పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై లక్ష్మయ్య భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి,గట్టి నిఘా ఉంచారు.



గణేష్ నిమజ్జన సందర్భంగా జల్ పల్లి చెరువు వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

## గణనాధున్ని దర్శించుకున్న మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్







**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** గణనాధుని కరుణ,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.శుక్రవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో ఎస్.వెంకటేష్,ను రామకృష్ణ హిల్స్ హనుమాన్ చౌరస్తా పోచమ్మ దేవాలయం వీధిలోని వివిధ మండపాల నిర్వాహకులు శాలువా వేసి ఘనంగా సన్మానించారు.దీంతో పాటు వేద పండితులు విఘ్నేశ్వరుని పూజ కార్యకమాన్ని నిర్వహించారు. సిద్ధి వినాయక మండపం జరిగిన వినాయకుని లడ్డు వేలంపాటలో రూ.55 వేలకు వేలంపడి విఘ్నేషుని లడ్డును రామకృష్ణ హిల్స్ సంతోష్ కుమార్ దక్కించుకున్నారు.లక్కీ డ్రాలో అదృష్టం వరించి 5 మిల్లీగ్రముల బంగారు లడ్డు వినాయకుని లాకెట్ ను రామకృష్ణ హిల్స్ కు చెందిన సంతోష్ కుమార్ ను వరించింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ శ్రీను,బొంబాయి రవి వెంకటరమణ గుప్తా,శేఖర్ రామకృష్ణ రిషి సునీల్ ప్రదీప్ అంబదాస్,చారి,జగదీష్ అగర్వాల్ శామ్ అగర్వాల్,పండ్ల సాయి మహేష్ నరేష్ వివిధ మండపాలలో నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు.


# గోడ ప్రతులను ఆవిష్కరణ..



**కామారెడ్డి.సెప్టెంబర్05(సూర్యరేఖ)** నిజామాబాదు జిల్లా కేంద్రంలోని శివాజీనగర్, తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం",బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. సిద్ధిరాములు ఆద్వర్యంలో "2025, అక్టోబర్, 11, 12,తేదీల్లో నిజామాబాదు జిల్లా కేంద్రంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,రాష్ట్ర రెండవ మహా సభల " గోడ ప్రతులు (గోడపోస్టర్లు) ఆవిష్కరణ చేసి, అనంత రం విలేకరుల సమావేశంలో రాష్ట్ర సిద్ధిరాములు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమకు పుట్టిన ఇల్లు అయినా నిజామాబాదు జిల్లా కేంద్రంలో 2025, అక్టోబర్,11,12,తేదీల్లో "తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ"రాష్ట్ర రెండవ మహా సభలు నిర్వహించడం జరుగుతుంది మొదటి రోజు అక్టోబర్, 11న మధ్యాహ్నం 1గంటలకు,తిలక్ గార్డెన్ నుండి,భారీ ర్యాలీ,పాత కలెక్టర్ కార్యాలయం వరకు, మధ్యాహ్నం 2గంటలకు,పాత కలెక్టర్ కార్యాలయం గ్రౌండ్ లో "బహిరంగ సభ" ఉంటుంది,రెండవ రోజు అక్టోబర్,12న నిజామాబాదు తిలక్ గార్డెన్" న్యూఅంబేద్కర్ భవనంలో ప్రతినిధుల మహా సభ,ఉదయం 10గంటలకు ప్రారంఅవుతుంది. మొదటి రోజు బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క,నల్ల సూర్యప్రకాష్, బిఎల్ఎఫ్ చైర్మన్ జయరాజ్ పకృతి కవి రచయిత ఏపూరి సోమన్న బహుజన యుద్ధనౌక ,జుపక సుభద్ర కవి రచయిత,వక్తలు:దండి వెంకట్,బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, ఎం,ఆంజనేయులురాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నగరపు ఎల్లయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు, సైదయ్య ,రాష్ట్ర కోషదికారి,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,సబ్బని లత,బహుజన లెఫ్ట్ మహిళ సంఘం,రాష్ట్ర అధ్యక్షురాలు,మంత్రి సుదర్శన్,రాష్ట్ర అధ్యక్షులు,తిరుపతి గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ్ల రాజు,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బాస్కర్ కామా రెడ్డి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్ బి,జగదీష్, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు చట్ల పొశవ్వ నిర్మల్ జిల్లా అధ్యక్షు లు కే,శ్రీ హరి,జిల్లా అధ్యక్షులు బి,నర్సిములు, జిల్లా కార్యదర్శి, సిద్దిపేట జిల్లా, గంగా మణి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కామారెడ్డి జిల్లా కార్యదర్శి యం,ప్రభాకర్,జగిత్యాల జిల్లా అధ్యక్షు లు రోహిణి మెదక్ జిల్లా అధ్యక్షురాలు, యం రాజేంద్రర్,బిఎల్ టీయూ నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సి,హెచ్ రాజు సిరిసిల్ల జిల్లా కార్యదర్శి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,వడ్ల సాయి కృష్ణ బిడియస్ఎఫ్,రాష్ట్ర అధ్యక్షులు, తదితరులు హాజరై ఈ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గం విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,రాష్ట్ర కోషది కారి,యస్, సయ్యద్ ఎ,లస్మబాయి జి,ఇందిరా ఎ,చిన్న గంగు చాకలి గోదావరి కే,పద్మ,ఎ రాజాగంగు చిన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

## ప్రశాంతంగా శోభాయాత్ర,నిమజ్జనం పూర్తి చేయాలి

**ఏసీపీ రమకుమార్**



**బెల్లంపల్లి,సెప్టెంబర్05(సూర్యరేఖ)**గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఏసీపీ రమకుమార్ కోరారు. పెద్దనపల్లిలోని శ్రీగణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.మధ్యమ సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.మండపాల నిర్వాహకులు శాంతియుతంగా ఉత్సవాలను పూర్తి చేయాలని సూచించారు.

## పేద ప్రజల అభివృద్ధే మోదీ లక్ష్యం..

**జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం చారిత్రాత్మకం..**
**మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక ఊరట..**
**రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్05 (సూర్యరేఖ)**దేశవ్యాప్తంగా కోట్లాది మందికి మేలు జరిగేలా జీఎస్టీ స్లాబ్‌లను కుదించి జీఎస్టీ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.శుక్రవారం రాజేంద్ర నగర్ లోని ఆయన కార్యాలయంలో వై.శ్రీధర్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జీఎస్టీ స్లాబ్‌లను కుదించడంతో సామాన్యులకు నేరుగా ఆర్థిక ఊరట కల్పించినట్టయిందని తెలిపారు.మోదీ ప్రభుత్వం వినాయక చవితి, బతుకమ్మ,దసరా పండుగల వేళ బహుమతిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్రశాఖ స్వాగతిస్తూ,ప్రధాని నరేంద్ర మోదీకి,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వై.శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు.ఎర్రకోటపై చెప్పిన మాటను నిలబెట్టుకున్న మన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.కొత్త జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలందరికీ మరింత ఆర్థిక లాభాలు చేకూరుతాయని,ఇదిరైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు కేవలం పన్ను సంస్కరణ కాదు. వికసిత భారత్ కోసం బలమైన అడుగులు అన్నారు.నిత్యవసర వస్తువులు ఇరిగేషన్ పరికరాలు ఆటో ఎలక్ట్రానిక్ పరికరాల జీఎస్టీ స్లాబ్ రేట్లు తగ్గాయని అన్నారు.

## ప్రజాభిమానాన్ని చాటుకుంటున్న మాజీ కౌన్సిలర్,ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్







**బెల్లంపల్లి,సెప్టెంబర్ 5(సూర్య రేఖ)** టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ గాంధీనగర్ గణేష్ మండలి గంగారం నగర్ గణేష్ మండలి విద్యాగణేష్ మండలి (కాల్టెక్స్)వద్ద గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులను విజయవంతంగా నిర్వహించేందుకు చేసిన కృషిని గుర్తిస్తూ కమిటీ సభ్యులు బండి ప్రభాకర్ యాదవ్‌ను శాలువాతో సన్మానించితమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.విద్యా గణేష్ మండలి (కాల్టెక్స్) నవరాత్రులలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన చిన్నారులకు బహుమతులను బండి ప్రభాకర్ యాదవ్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.పిల్లలకు ప్రోత్సాహకరంగా బహుమతులు అందజేయడం అందరిని ఆనందపరిచింది.ఈ సందర్భంగా బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. నవరాత్రులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫల్యంగా జరగడం కమిటీ సభ్యుల కృషి,వార్డు ప్రజల భక్తిశ్రద్ధల ఫలితమని పేర్కొన్నారు.నిమజ్జన కార్యక్రమాలు కూడా సజావుగా జరగాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.అలాగే బహుమతి ప్రధానోత్సవానికి సహకరించిన మెన్స్ క్లబ్ కమిటీ సభ్యులను అభినందించారు.ప్రజలతో ఎల్లప్పుడూ కలిసిమెలసి ఉండే నాయకుడిగా బండి ప్రభాకర్ యాదవ్ చూపుతున్న వినయం సేవాభావం స్థానికుల హృదయాలను గెలుచుకుంటోంది.

## నాతరి స్వామి ఇంట్లో గణనాధుని నిమజ్జన ప్రత్యేక పూజలు



**బెల్లంపల్లి,సెప్టెంబర్5(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజక వర్గంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ఇంట్లో గణనాధునికి ప్రత్యేక పూజలు జరిపారు.కుటుంబ సభ్యులు సంపూర్ణ భక్తితో పూజలు నిర్వహించగా,స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పూజా వాతావరణం ఆధ్యాత్మిక శోభను కలిగించింది.నాతరి స్వామి కుటుంబం చూపిన వినయం,భక్తిశ్రద్ధ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. గణనాధుని ఆశీస్సులతో ప్రతి ఇంటా శాంతి,సౌభాగ్యం నిండాలని వారు ఆకాంక్షించారు.

## విజయవంతంగా ముగిసిన బెల్లంపల్లి వినాయక నిమజ్జనం

**పోలీసులు నిరంతర పర్యవేక్షణ**



**బెల్లంపల్లి,సెప్టెంబర్5(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణంలో గణనాధుని నిమజ్జన కార్యక్రమాలు విశేషంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రూరల్ సీఐ హనూక్ తెలిపారు.పట్టణంలోని పోచమ్మ గడ్డ వద్ద జరిగిన నిమజ్జన కార్యక్రమాన్ని రూరల్ సీఐ హనూక్, వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు నిరంతర పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధుని నామస్మరణతో ఊరేగింపులో ఆనందంగా నిమజ్జనం చేశారు.చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో పట్టణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.నిమజ్జనానికి సంబంధించిన భద్రతా చర్యల్లో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను సజావుగా కొనసాగించారు.స్వచ్ఛంద సేవకులు,స్థానిక సంఘాల సహకారంతో కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తయింది. తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలు రాత్రివరకు నిరంతరాయంగా కొనసాగాయి.భక్తుల సహకారం,కమిటీ సభ్యుల కృషి,పోలీసుల అప్రమత్తత కలసి ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశాయి. ముఖ్యంగా రూరల్ సీఐ హనూక్,వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు చూపిన శ్రద్ధ,పర్యవేక్షణతో నిమజ్జనం ఘనంగా పూర్తయింది.

## వినాయక నిమజ్జనంకు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం.. బాలుడు మృతి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 05 (సూర్యరేఖ)** వినాయక నిమజ్జనం వేడుకల్లో పాల్గొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతున్న బాలుడిని వేగంగా దూసుకువచ్చిన ఇటుక లారీ ఢీకొనడంతో బాలుడు మృతి చెందిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై జయరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సన్నీ(15) స్నేహితులతో కలిసి శుక్రవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నాడు.పీవీ నరసింహాంావు ఎక్స్ప్రెస్ వే 310 పిల్లర్ నెంబర్ వద్ద రోడ్డు దాటుతున్న సన్నీని డైరీ ఫార్మ్ చౌరస్తా నుండి ఆరాంఘర్ వైపు శరవేగంగా వచ్చిన ఇటుక లోడు లారీ సన్నీని ఢీకొట్టింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సన్నిని పోలీసులు చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సన్నీ మృతి చెందాడు.మృతదేయాన్ని ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు


## శాంతి,సామరస్యంతో మిలాద్ ఉన్ నబీ

**బెల్లంపల్లిలో అన్నదానం నిర్వహణ**



**బెల్లంపల్లి,సెప్టెంబర్5(సూర్య రేఖ)** బెల్లంపల్లిలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు శాంతి సామరస్య వాతావరణంలో జరిగాయి. మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో కాంటా బస్ స్టాండ్ వద్ద అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏసీపీ రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పండుగలు ప్రజల మధ్య ప్రేమ,సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలి.భక్తి భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ సంఘాల ప్రతినిధులు,వన్ టౌన్ సీఐ శ్రీనివాస్ రావు,ఎస్సై రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా పేరుతో రూ.50 లక్షల వసూలు






**జల్ పల్లి,సెప్టెంబర్05(సూర్యరేఖ)** హైడ్రా పేరిట రూ.50 లక్షలు వసూలు చేసిన నరేష్, శ్రీనివాస్,ప్రవీణ్,లపై కేసు నమోదు అయిందని పహాడిషరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తుక్కుగూడ మునిసిపాలిటీ మంఖాల్ గ్రామం పరిధిలో ఓకంపెనీ లేఅవుట్ వేయగా సూరం చెరువును ఆక్రమించి, కొత్తకుంటలో మట్టిపోసి బాక్స్ డ్రైన్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదు అందింది.హైడ్రా నిర్మాణ సంస్థ విచారణ చేపట్టగా వర్టెక్స్ కంపెనీపై రెండు కేసులు నమోదు చేసింది.తమ భూమిని సైతం సంస్థ ఆక్రమించి రోడ్డు నిర్మించిందని చైతన్యరెడ్డి అనే మహిళ హైడ్రాకు ఫిర్యాదు చేశారు.రోడ్డును తొలగించాలనే ఫిర్యాదుతో ఇరు వర్గాలతో హైడ్రా విచారణ జరుపుతున్న నేపథ్యంలో మాకు హైడ్రా అధికారులు తెలుసని,చైతన్యరెడ్డికి న్యాయం చేస్తామని ఆమె నుండి వీరంతా కలిసి రూ.50 లక్షలు వసూలు చేసినట్లు విచారణలో తేలగా వారిపై హైడ్రా ఏసీపీ తిరుమలేష్ పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సొంతింటి ఇల్లు కావాలా.. క్వాటర్ కావాలా..

**సిఐటియు నాయకులు**



**మందమర్రి,సెప్టెంబర్5(సూర్యరేఖ)** సొంతింటి ఇల్లు కావాలా..క్వాటర్ కావాలా...అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 11,12 తేదీల్లో జరగనున్న పోలింగ్ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు పాల్గొనాలని డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్,బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్,ఆర్గనైజర్ బాసబోయిన కుమారస్వామి విజ్ఞప్తి చేశారు.సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయడం వల్ల సంస్థకు తగ్గనున్న భారం గురించి,కార్మికులకు సొంత ఇంటి కల కొరకు సిఐటియు ఎందుకు పోరాటం చేస్తుందో వారికి తెలియజేశారు.అనంతరం సెక్యూరిటీ సిబ్బందికి సమయం దాటిన ఇప్పటివరకు యూనిఫామ్ క్లాత్,బూట్లు ఇవ్వలేదని,గనులపై గస్తి నిర్వహిస్తున్న సమయంలో చెట్ల పొదల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిని తొలగించాలని,రాత్రి షిఫ్ట విధులు నిర్వహించే గార్డులకు టార్చ్ లైట్ ఇవ్వాలని,పోస్టులలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి రామకృష్ణాపూర్ వారికి గతంలో మాదిరి పరేడ్ అక్కడే ఏర్పాటు చేయాలని పోస్టులన్నింటిలో వర్షానికి ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు చేయాలని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి పరేడ్ అలవెన్స్ లేనందున వారి పర్చేస్ ఆర్డర్లలో పరేడ్ అలవెన్స్ ఇచ్చేలా మార్పులు చేయాలని కోరుతూ సీనియర్ ఇన్స్పెక్టర్ కు సెక్యూరిటీ సిబ్బంది తరపున సిఐటియు నాయకులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.మందమర్రి ఏరియాలోని సెక్యూరిటీ కార్యాలయంలో సిబ్బందిని కలుసుకుని పరేడ్ అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది యూనిఫామ్ వేసుకోకపోతే ఇబ్బంది పెట్టే యాజమాన్యం సమయానికి ఇవ్వాల్సిన యూనిఫామ్ బూట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరైనది కాదని,సెక్యూరిటీ సిబ్బంది తగ్గుతున్నందున కొత్తగా వస్తున్న యువతి యువకులతో రిక్రూట్మెంట్ చేసి సంస్థ ఆస్తులను కాపాడాలని,క్యాడర్ స్కీమును కొలిండియాలో మాదిరి మార్చాలని,రిటైర్మెంట్ సమయంలో వస్తున్న జమేదార్, ఇన్స్పెక్టర్ ప్రమోషన్ల వలన వేరే ఏరియాకు వెళ్లడం ఇబ్బంది కలుగుతున్నందున ఎక్కడివారికి అక్కడే ప్రమోషన్లు ఇవ్వాలని,గుర్తింపు సంఘం గత సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ఆలస్యం కావడం వల్ల కార్మికుల్లో పూర్తిస్థాయిలో బదనం కాకముందే యాజమాన్యంపై గతంలో మాదిరి పోరాటాలు చేసి లాభాలు ప్రకటింపచేసి యాజమాన్యం చేత 35% వాటా చెల్లించేలా ఒత్తిడి చేసేలా అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం చేయాలని అన్నారు.

## నిమజ్జనానికి తరలిన లక్ష్మీరాంహారన్ అపార్టుమెంట్ గణనాధుడు




**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్లోని అత్తాపూర్ లోని లక్ష్మీరాం హారన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానికులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అపార్టుమెంట్ నుంచి గణనాధునికి నిమజ్జనానికి తరలిస్తున్న క్రమంలో అపార్టుమెంట్ వాసులు పెద్ద ఎత్తున నిమజ్జనానికి తరలివెళ్లారు.

## నిమజ్జనానికి తరలిన గణపయ్యలకు హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం



**మందమర్రి,సెప్టెంబర్5(సూర్యరేఖ)**నవరాత్రుల పాటు పూజలు అందుకుని శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరిన గణనాధులకు పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,నిమజ్జనానికి తరలిన ప్రతి ఒక్క గణనాధుని వాహనానికి కొబ్బరికాయ కొట్టి,ఆయా గణపతి కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి,నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను కమిటీ సభ్యులకు సూచించారు.శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తుగా మండపాల కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశాలు సత్ఫలితాలను ఇచ్చాయి.సీఐ శశిధర్ రెడ్డి సారధ్యంలో ఎస్సై రాజశేఖర్ ఆద్వర్యంలో పోలీస్ యంత్రాంగం చక్కగా కృషి చేశారు.అలాగే నిమజ్జన కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ,ప్రభుత్వ అధికార యంత్రాంగం,పోలీసు యంత్రాంగం,పురపాలక సంఘం,సింగరేణి,ఎలక్ట్రికల్ శాఖలు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జనం విజయవంతానికి కృషి చేశారు.

## కాటేదాన్ టిఎన్జీవోస్ కాలనీలో రూ.1.40 వేలు పలికిన గణేష్ లడ్డూ



**రాజేంద్రనగర్,సెప్టెంబర్05 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ టిఎన్జీవోస్ కాలనీ పార్కు వద్ద నెలకొల్పిన విగ్నేశ్వరుడి లడ్డూ రూ.1.40 వేలు పలికింది.ఏపీజే అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని లడ్డును కోకాపేట్ కు చెందిన వి.ప్రవీణ్ రెడ్డి వేలంపాటలో పోటీపడి కైవసం చేసుకున్నాడు. ప్రవీణ్ రెడ్డి ఈ లడ్డును కైవసం చేసుకోవడం ఇది మూడోసారి. తాను గణేష్ లడ్డూను వేలంపాటలో తీసుకోవడం వల్ల తన అభివృద్ధికి భగవంతుడు ఆశీస్సులు అందించారన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**కొల్చారం,సెప్టెంబర్5(సూర్య రేఖ):** తుక్కాపూర్ గ్రామంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించి,అలాగే గణపతి విగ్రహా ధాత ఆరే పశుపతిరావును,అన్న ప్రసాద దాత టెక్మాల్ శివకుమార్ ను ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో లడ్డును శివప్పగారి సతీష్ కుమార్ రూ.21 వేలకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు







**కన్నుల పండువగా శోభాయాత్ర**
**ఆకట్టుకున్న గణనాధుని వైవిధ్యా రూపాలు**
**గణపతి పప్పా మోరియా నినాదాలతో మార్మోగిన మందమర్రి**
**జైజై గణేశా అని నినదిస్తే.. బైబై అంటూ గంగమ్మలో విలీనమైన పార్వతి తనయుడు**

**మందమర్రి,సెప్టెంబర్5(సూర్య రేఖ)** తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడి చేరాడు.మందమర్రి పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహించిన భక్తులు శుక్రవారం గంగా తనయుడి నిమజ్జనోత్సవాన్ని వైభవంగా, కనుల పండుగగా నిర్వహించారు.వైవిధ్య భరితమైన రూపాల్లో తొమ్మిది రోజులు ఓ బొజ్జ గణపయ్య..నీ బంటు నేనయ్యా..కమ్మని నెయ్యి కందిపప్పయ్యా..అంటూ పాటలు పాడుకుంటూ భక్తులు సమర్పించిన ఉండ్రాళ్ళను ఆరగించిన శివపుత్రుడు బై బై అంటూ గంగమ్మ ఒడిలోకి వెళ్లిపోయాడు.

శోభాయాత్రకు ముందు తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న లడ్డు కలశం వస్త్రాలు వేలం పాట నిర్వహించగా,కొన్ని మండపాలు లాటరీ ద్వారా అందజేశారు. వేలాది మంది భక్తులు జై గణేశా జై జై గణేశా అని నినదిస్తూ గణపతి బప్పా మోరియా అంటూ జయ జయ ద్వానాలు చేస్తూ నిర్వహించిన శోభయాత్ర ఆధ్యాంతం కన్నుల పండువగా సాగింది. శోభాయాత్రలో స్వామి వారికి మంగళహారతులతో భక్తులు స్వాగతం పలికారు.భాజా భజంత్రీల మధ్య మహిళలు యువకులు,చిన్నారులు సంప్రదాయ బద్ధంగా ఏకరూప దుస్తులు ధరించి,కోలాటాలతో లయబద్ధంగా మహిళల నృత్యాలు అలరించాయి. ప్రసాదాలు ఇంటింటికి పంచుతూ యువత జోష్ తో టపాసులు,రంగులతో కేరింతల నడుమ శోభాయాత్ర నిర్వహించి గణనాధున్ని గంగమ్మ ఒడిలో చేర్చారు.

# వినాయక నిమజ్జనంలో భక్తుల కోసం జలమండలి తాగునీటి శిభిరాలు





**భక్తుల కోసం 123 వాటర్ క్యాంపులు..**
**35 లక్షల వాటర్ ప్యాకెట్లు.**
**అధికారులతో ఎండీ అశోక్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్**


**హైదరాబాద్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చుడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు.గణేష్ నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ఆయన డైరెక్టర్లు సీజీఎంలు,జీఎంలతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చుడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 123 ప్రత్యేక తాగునీటి శిభిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు నగర వ్యాప్తంగా నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన 72 బేబీ పాండ్స్ (నీటి కొలనులు) వద్ద నీటి క్యాంపులు సైతం నిర్వహిస్తోందన్నారు.నగరంలో గణేష్ శోభయాత్ర జరిగే దారి వెంట ఆయా ప్రాంతాలతో పాటు ట్యాంక్ బండ్,డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయం,పరిసర ప్రాంతాల్లో వాటర్ క్యాంపులు ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా మొత్తం 35లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఇప్పటికే 3,5,7,9 వ రోజుల్లో నిమజ్జనం కోసం ఓఆర్ఆర్ పరిధిలో ఏర్పాటు చేసిన నీటి కొలనుల వద్ద జలమండలి తాగునీటి శిభిరాలను నిర్వహించింది.ఇవే కాకుండా అవసరమైన చోట్ల డ్రమ్ముల్లోనూ మంచినీరు అందిస్తామన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తామన్నారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నోడల్ రూట్ అధికారుల నియామకం వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన మంచినీటి శిబిరాల నిర్వహణ పర్యవేక్షణ ఇతర సమస్యలు పరిష్కారానికి నోడల్ అధికారుల్ని నియమించినట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా ఏరియాకు ఒక రూట్ ఆఫీసర్ ను సైతం నియమించినట్లు పేర్కొన్నారు. అలాగే మంచినీటి శిభిరాల్లో భక్తులకు మంచినీటిని అందించేందుకు 24 గంటలు షిఫ్టులవారీగా సిబ్బందిని అందుబాటులో ఉంచుతారన్నారు. రద్దీని బట్టి కొన్ని ప్రాంతాల్లో 24 గంటలు మరికొన్ని ప్రాంతాల్లో 48 గంటల పాటు మంచినీటి శిభిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేసిందన్నారు.రానున్న 72 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు క్లోరిన్ లెవెల్స్ పరీక్షించాలన్నారు. భక్తుల రద్దీని బట్టి తాగునీటి వసతి కల్పించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు అవసరమైన సమయాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సివర్ జెట్టింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.ఎలాంటి సమస్యలు రాకుండా పోలీసు జీహెచ్ఎంసీ హైడ్రా నిర్వాహణ కమిటీలతో సమన్వయం చేసుకోవాలన్నారు.అటు మిలాద్ ఉన్ నబీ పండగకు ఏర్పాట్లపైనా ఎండీ సమీక్షించారు. నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసే అన్నదాన శిబిరాలకు ఉచితంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిందన్నారు.జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ టీమ్(క్యూఏటీ)లు ఎప్పటికప్పుడు వాటర్ క్యాంపుల్లో మంచినీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు క్లోరిన్ లెవల్స్ తగిన మోతాదులో ఉండేలా చూస్తున్నాయి.గణేష్ నిమజ్జన శోభయాత్ర జరిగే అన్ని రూట్లలో ఎటువంటి ఆటంకాలు,ఇబ్బందులు కలగకుండా వాటర్ లీకేజీలు,సివరేజీ ఓవర్‌ఫ్లోలు లేకుండా జలమండలి ముందస్తు నిర్వహణ చర్యలు చేపట్టినట్టు వివరించారు.




## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి..

**గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్తీక్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి,లు**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** గణనాధుని కృప కటాక్షాలు అందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు. గగన్‌పహాడ్ శ్రీశివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి,లు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ మేరకు వారికి శీలం తిరుపతి రెడ్డి ఆహ్వానం పలికారు. స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను విజయవంతం చేశారు. విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని గణపతిని కోరుకున్నారు.వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే వారికి విఘ్నాలను తొలగిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ వెంకటేష్,రాముయాదవ్,రఘు యాదవ్ సూరెడ్డి సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రసద వితరణ..







**అందోల్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** జహీరాబాద్ మండలం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమ్మజనం చివరిరోజు సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు న్యాయవాది శంకర్ సంగప్ప ఆధ్వర్యంలో ప్రసాద వితరణ నిర్వహించారు.చెప్పటి పులహొర,స్వీట్లు, వాటర్ తీర్త ప్రసాదాలు ప్రతి ఒక్కరికి వేల సంఖ్యలో భక్తులకు వితరణ చేశారు ముదిరాజ్ కుటుంబ సభ్యులను భక్తులు,జహీరాబాద్ మండలాల నుంచి నిమజ్జనానికి వచ్చిన భక్తులందరూ ముదిరాజ్ సంఘం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం సంతోషమన్నారు.ముదిరాజ్ సంఘానికి ఆ దేవుడు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

## రూ.12 వేలు పలికిన గణనాధుని లడ్డు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్05 (సూర్యరేఖ)** హైదర్ గూడలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను వేలంపాటను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నారగూడెం శ్రీరాంరెడ్డి రూ.12 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు.అనంతరం ప్రతిష్ఠించిన మట్టి వినాయకున్ని అక్కడే నీటితో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులందరూ పాల్గొన్నారు.



# ఉప్పల్ బగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు





**మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,**

**ఉప్పల్, సెప్టెంబర్ 05 (సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రత్యేక పూజ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ హెచ్ఎండిఏ మాజీ కమిషనర్ (ఐఏఎస్) చిరంజీవులు,నాంపల్లి కోర్టు సెషన్ జడ్జ్ సాయిభూపతి,ఉప్పల్ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ ప్రతిమా సోహ,డిఈ సుబ్బారావు,ఏడిఈ దశరథ్,ఏఈ కిరణ్,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ స్టాఫ్, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని గణేష్ మండపం సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీవాసులు,మహిళలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరా ఉన్నత ఫాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి లక్ష్మినర్సిహ్మనగర్ ప్రాంతంలోని విఘ్నేశ్వరా ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ జయశ్రీ ఆద్వర్యంలో డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవంను పురష్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్వాహకులు ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి, పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య పాల్గోని డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్యను సత్కరించారు.ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ...డా. సర్వేపల్లి రాధాకృషన్ అధ్యాపకుడుగా జీవితం ప్రారంబించి,తత్వవేత్తగా అంచలంచలుగా ఎదుగుతూ భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా రెండుపర్యాయాలు రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవి చేపట్టి దేశం క్లిష్టపరిస్థితుల్లో ప్రధానులకు మార్గదర్శకాలను సూచించారని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు సంజు,ఆఫ్సా,హారిక రెడ్డి,ఆశియా,నైలా హేమ,లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ ఎస్ఆర్ అపార్ట్ మెంట్లో రూ. రూ.2,09,116 పలికిన గణేష్ లడ్డు..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** బండ్లగూడ ఎస్ఆర్ అపార్ట్ మెంట్,లో విద్యారన్య పాఠశాలలకు ఎదురుగా ఉన్న సఫైర్,ఎంరాల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డు వేలం ఆకట్టుకుంది.ఈ వేలంలో ఐరా కేఫ్ అధినేత నవ్య రూ.2,09, 116 లకు లడ్డూను వేలం పాటలో పోటీపడి దక్కించుకున్నారు.వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ వేలం నిర్వహిస్తారు.ఈసారి వేలంలో ఐరా కేఫ్ అధినేత నవ్య అత్యధిక ధర వెచ్చించి లడ్డూను సొంతం చేసుకున్నారు.వేలంలో వచ్చిన మొత్తాన్ని సఫైర్,ఎంరాల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్ కార్యక్రమాలకు,సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు.లడ్డు వేలం ఈ వేడుకలకే హైలైట్ గా నిలిచింది.ఐరా కేఫ్ అధినేత నవ్య,ను పలువురు అభినందనలు తెలిపారు.

## లడ్డు వేలం పాటలో రూ.40వేలకు దక్కించుకున్న శశికాంత్ నగ్వాన్



**మేడ్చల్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కేఎల్ఆర్ నగర్ లో గల రోడ్ నంబర్ 8లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం సాయంత్రం వినాయకుడి నిమర్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో రోడ్డు నంబర్ 7 కాలనీవాసులు శశికాంత్ నగ్వాన్ తన కుటుంబ సభ్యులతో వేలం పాటలో పాల్గొని రూ.40 వేలకు స్వామివారి లడ్డును దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్థ్ నగ్వాన్ తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ మార్గదర్శకుడు

**గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ..**
**మిథిలేష్ కుమార్**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మార్గదర్శకుడని కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ ఎమ్.మిథిలేష్ కుమార్ పేర్కొన్నారు.జియాగూడ డివిజన్ ప్రాంతంలోని ఇంద్రాణి మహా విద్యాలయ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఓడి ఇంద్రాణి అశోక్ కుమార్ సూచనల మేరకు డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఎమ్. మిథిలేష్ కుమార్ అతిధులుగా వైస్ ప్రిన్సిపాల్ ఎం.దివ్య జ్యోతి,లు పాల్గొని డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.నిరంతర విద్యార్థిగా ఆర్జించిన జ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించిన తాత్విక ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ అని కీర్తించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ప్రియాంశుశ్రీవాస్తవ్,అకడమిక్ కోఆర్డినేటర్ సింధూజ ఇంచార్జు శ్వేత,మీనాక్షి, శిరీష,ఆఫీస్ సబార్డినేట్ మిస్టర్ రిజ్వాన్,ఫ్లోర్ ఇంచార్జ్ రవి,టీచర్లు రాధిక మహేశ్వరి సరిత అనసూయ, భాగ్యరేఖ వనిత ప్రియ రేష్మ స్వర్ణలత ప్రగతి అశ్విని నర్సింగ్‌రావు వీరేందర్ మాన్వి,నితీష,తదితరులు పాల్గోన్నారు.

# జీఎస్టీలో సంస్కరణలు..పేద, మధ్యతరగతి ప్రజల్లో ఉపశమనం

**కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల భవిష్యత్తుకు భరోసా.**
**బిజెపి నేత మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు**



**ఉప్పల్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** జీఎస్టీ స్లాబుల్లో సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బిజెపి నాయకులు, మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సంస్కరణలు పేద, మధ్య తరగతి ప్రజల్లో ఉపశ మనం కలిగిస్తుందని, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విషయంలో తీసుకున్న నిర్ణయం చాల మంచిదని,ఈ విధంగా ఇంకా సామాన్య ప్రజలకు మేలు చేసే ఎన్నో నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు.జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా సంస్కరణ నిర్ణయాలను ముందుకు తీసుకువచ్చారని,దీంతో పేద మధ్యతరగతి రైతులకు ఉపశమనం కలుగుతుందని చెప్పారు. విద్య,బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడంతో ప్రజలపై భారం ఉండదన్నారు.పేదల భవిష్యత్తుకు మరింత భరోసా కల్పించడానికి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సంస్కరణలు దేశంలోని కోట్ల కుటుంబాల కష్టాలను తగ్గిస్తాయని, ప్రజల సంక్షేమం కోసం సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్రమోదీ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు జీఎస్టీ కౌన్సిల్,కు కృతజ్ఞతలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి నిజమైన దీపావళి బహుమతిగా నిలుస్తాయని అభివర్ణించారు. బిజెపి అధ్యక్షులు ఫనీంద్ర మాట్లాడుతూ... అవినీతి లేని పాలన,దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా పేద,మధ్యతరగతి దిగువ మధ్యతరగతి ప్రజల నిత్యా వసరాల వస్తువులపై భారం తాగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎంతో ఊరట లభించిందన్నారు.

## మధుకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీఆర్



**ఉప్పల్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** ఉప్పల్ సెవెన్ హిల్స్ కాలనీ చెందిన మధుకర్ రెడ్డి తండ్రి మంగారెడ్డి గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మధుకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మాంగారెడ్డి మృతి వారి కుటుంబానికీ తీరని లోటు అన్నారు.

## వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



**ఉప్పల్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మాజీ ఉప్పల్ శాసన సభ్యులు ఎన్ వివిఎస్ ప్రభాకర్,మాజీ ఎమ్మెల్సీ కె. జనార్దన్ రెడ్డి,ఉప్పల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,లు ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.హెచ్ బికాలనీకాలనీ డివిజన్ -డివిజన్ అధ్యక్షుడు రాంప్రదీప్,శక్తి యూత్ అసోసియేషన్ బాలకిషన్,ఎన్టీఆర్ నగర్,కురువ సంఘం,బీరప్ప ఎన్టీఆర్ నగర్,నాగి,మల్లపూర్ డివిజన్ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సూర్యనగర్- శైలేష్ రెడ్డి,ఏకదంతా యువత అసోసియేషన్ ఓల్డ్ మల్లాపూర్- రవీంద్రసాగర్,భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్లాపూర్ ఓల్డ్ విలేజ్,సతీష్ గౌడ్, నాచారం డివిజన్ నేతాజీ యూత్ అసోసియేషన్- నాచారం విలేజ్,నవీన్,అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్- మల్కా ప్రకాష్,నవ చైతన్య అసోసియేషన్- రాఘవేంద్ర నగర్,పోతగాని గోపాల్ గౌడ్,ల ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాలను వారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్


**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్**



**ఉప్పల్,సెప్టెంబర్ 05 (సూర్యరేఖ)** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హబ్సిగూడ డివిజన్ లోని గోఖలేనగర్,శ్రీనివాసపురం,వెంకట్ రెడ్డి నగర్,గణేశ్ నగర్,లలోఎర్పాటు చేసిన గణపతి మండపాలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వివిఎస్ ప్రభాకర్,హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ లు,సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మండప నిర్వహకులు ఆతిథిలను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ బిజెపి డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్,దేవసాని బాలచందర్,తిండేరు హనుమంతరావు,గడ్డం సాయికిరణ్,బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి,దారం వెంకటేష్ గుప్తా,పీసరి శంకర్,ఆవుల సుధాకర్,సోమ శ్రీనివాస్ గుప్తా,కోండేరు ప్రవంతితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలు





**పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జన సమితి నేతలు..**
**సర్వమత పెద్దల ఆశీర్వాదం తీసుకున్న కోదండరాం**
**భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యమకారులు..**

**హైదరాబాద్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు,తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నాంపల్లి పార్టీ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం.నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మొదటగా సర్వమత పెద్దల ఆశీర్వాదం కోదండరాం స్వీకరించారు. పార్టీ కార్యకర్తల అభిమానుల సమక్షంలో కోదండరాం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కోదండరాంను పలువురు శాలువలతో,పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదిన వేడుకలు సమాజ సేవ కోసం,సమాజంలో మరింత బాధ్యతను పెంచే విధంగా చేశాయని కోదండరాం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.కోదండరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి,యువజన జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా,విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్,బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్ కుమార్,కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆకుల శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం,నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్,జన సమితి నాయకులు సర్దార్ వినోద్ కుమార్,కార్యాలయ ఇంచార్జ్ హనుమంత రెడ్డి,మహిళా జనసమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పుష్పలీల,నాయకులు జైపాల్ రెడ్డి,మెరుగు శ్రీనివాస్ యాదవ్,లక్ష్మణ్,సయ్యద్ ఇస్మాయిల్ హనుమంత్ గౌడ్,రమేష్,అజయ్ గౌడ్ వెంకటయ్య రవీందర్ యాదవ్ సురేష్ భాష సాయి దయాకర్ జహీర్, బాలరాజు,వీరన్న తదితరులు ఉన్నారు.



**శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యమకారులు..**

తెలంగాణ ఉద్యమకారుల సంఘాల నేతలు చీమ శ్రీనివాసరావు నేతృత్వంలో పలువురు ఉద్యమకారులు కోదండరాం నివాసం వద్ద ఆయనకు పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఉద్యమకారుల జేఏసీ నాయకులు రామగిరి ప్రకాష్,లాలయ్య నేతృత్వంలో మరో ఉద్యమకారుల సంఘం నేత మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు కోదండరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆపరేషన్ సిందూర్ మండపంలో గణేశునికి పూజలు చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి






**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ శివబాగ్ ప్రాంతంలోని గాయత్రీనగర్ లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై వినాయకుడిని సందర్శించి పూజలు నిర్వహించి వినాయకుని ఆశీస్సులు తీసుకున్నారు.భారతీయ జనతాపార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ మర్యాదపూర్వకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానించి శాలువాతో సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ...ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపం దేశభక్తిని చాటిచెబుతోందన్నారు. మండపం లోపల అస్త్రశస్త్రాలతో ఇరు వైపులా యుద్ధ ట్యాంకులు, గగనతలంలో యుద్ధ విమానాలు,ఆకాష్ క్షిపణులు ఎస్400 రక్షణ శ్రేణి కవచం చూపరులను ఆకట్టుకుంటున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ నాయకులు అనిల్ రాధాకృష్ణ గంగాధర్ డిజ్వర్ సింగ్ సందేశ్,శివరాజ్,దేవర విద్యాసాగర్ నాగరాజు రఘునాథ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లయ్య మరణం తీరని లోటు..

**రామాయంపేట,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** తెలంగాణ కార్మిక ఉద్యమానికి చెరగని ముద్ర వేసిన ప్రముఖ కార్మిక నాయకుడు,ఐఎన్‌టియుసి యూనియన్‌ను ఏకధాటిగా నడిపించిన గాజుల ఎల్లయ్య మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పలువురు నాయకులు పేర్కొన్నారు.బిహెచ్ఇఎల్ స్థాపన కాలం నుంచి కార్మికుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ,వారికి అన్ని వేళలా అండగా నిలిచిన ఎల్లయ్య,కార్మిక సమస్యల పరిష్కారానికి ఎన్నో కృషులు చేశారు. బిహెచ్ఇఎల్‌లో అధ్యక్షుడిగా పని చేసిన ఆయన, అక్కడి కార్మికులకు న్యాయం చేయడమే ధ్యేయంగా సేవలందించారు. ఈ సందర్భంగా రాగి రాములు మాట్లాడుతూ... "కార్మికుల సేవలో ఎల్లప్పుడూ ముందుండి ఎల్లయ్య అందరి మన్ననలు పొందారు. అప్పటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ పీవీ నరసింహా రావు,నీలం సంజీవరెడ్డి,మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి,వంటి అతిరథ మహారథులతో సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తి. తెలంగాణ ఉద్యమంలో 1969,2001 రెండుసార్లు కూడా ఆయన చురుకైన పాత్ర పోషించారు.ఆయన మరణం రాష్ట్రానికి ఒక గొప్ప నాయకున్ని కోల్పోయినట్లే," అన్నారు. అక్కన్నపేటలో జన్మించిన ఎల్లయ్య,పదవ తరగతి వరకు అక్కడే చదువుకున్నారు.అనంతరం మెద్చల్ ఐటీఐలో విద్యనభ్యసించి,కొత్తగా ఏర్పడిన మెదక్ జిల్లాలోని బిహెచ్ఇఎల్‌లో ఒక సాధారణ కార్మికుడిగా జీవితం ప్రారంభించారు.క్రమంగా తన పట్టుదలతో కార్మిక నాయకుడిగా ఎదిగి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు.తెలంగాణ కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టం అయిన గాజుల ఎల్లయ్య మరణం అందరినీ విషాదంలో ముంచెత్తిందని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.




## వృత్తికి వన్నెతెచ్చిన ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావుకు సత్కారం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్05(సూర్యరేఖ)**జియాగూడ డివిజన్ ప్రాంతంలో గల దిశ్లోక ఉన్నత పాఠశాలలో వైస్ ప్రిన్సిపల్ అమీత్ చరన్ ఆధ్వర్యంలో ఉపాద్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్లోక స్కూల్స్ చైర్మన్ బిట్లా శ్రీనివాస్ రెడ్డి,అతిధులుగా ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్య పాల్గొని డా.సర్వేపల్లి రాధాకృషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అతిధులు దిశ్లోక ఉన్నత పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్రావును శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛము అందజేసి వారి సేవలకు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజానికి భావి భారత పౌరులను అందించే అధ్యాపక వృత్తి నుండి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ అంచలంచలుగా ఎదిగి దేశానికి రెండు మార్లు ఉప రాష్ట్రపతి,ఒక్క మారు రాష్ట్రపతిగా భాద్యతలు చేపట్టి దేశానికి సేవలు చేసి వన్నెతెచ్చిన వ్యక్తిగా డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ నిలిచారన్నారు.సేవలందించిన మహాను భావుడి జన్మదినంను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రతన్ ప్రకాష్ జైస్వాల్ ఎం.తిరుమలరావు బి.అన్వేష్,వైస్ ప్రిన్సిపాల్స్ వి.అమిత చరణ్,జయ,బి.లావణ్య,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం..



**నిజాంపేట,సెప్టెంబర్05(సూర్యరేఖ)** జీఎస్టీ తగ్గించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీజేపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ వస్తువులపై జీఎస్టీని తగ్గించడం వల్ల పేద ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మేకల రమేష్,గరుగుల సుధాకర్ అక్కల నవీన్,రాజు,శంకర్,స్వామి,సందీప్ గౌడ్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఘనాపూర్ ఐఎంఎల్ డిపోలో..సెక్యూరిటీ గార్డుల పోస్టుల కోసం గందరగోళం



**కొల్చారం,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** మెదక్ జిల్లాకొల్చారం మండలం చిన్న గణపురం ఐఎంఎల్ డిపోలో గతంలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన..కొంతమంది..రిటర్మెంట్ అయ్యారు.వారి స్థానంలో కొత్తవారిని నియమించారని తెలుసుకున్న చిన్న ఘనాపూర్ గ్రామ నిరుద్యోగ యువకులు గతంలో ఉపాధి లేక ఐఎంఎల్ డిపో ముందు హమాలీ పని కోసం,సెక్యూరిటీ గార్డ్ కోసం,డిపోలో ఏదైనా సపాయి పని కానీ,ఆఫీస్ బాయ్ గా కానీ పని దొరుకుతదేమో అని గత రెండు నెలలు పగలు రాత్రి అనక టెంటు వేసుకొని కూర్చున్న రోజులు ఉన్నాయి. తీరా ఆరాతిస్తే గతంలో ధర్నా చేసిన హమాలి యూనియన్ సంఘంలో నుండి ఐదుగురు సభ్యులను హమాలి సంఘం యూనియన్ సంఘ సభ్యులకు తెలియకుండా సెక్యూరిటీ గార్డ్ పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుసుకున్న చిన్నగనాపూర్ నిరుద్యోగ యువకులు శుక్రవారం ఉదయం ఐఎంఎల్ డిపో ముందు ధర్నాకు దిగారు.సుమారు 150 వరకు అమాలి యూనియన్ సభ్యులు ఉన్న వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఐఎంఎల్ డిపోలో సెక్యూరిటీగా ఒక్కరోజు డ్యూటీ చేస్తున్నారని తెలుసుకున్నారు.గ్రామ యువకులు వారిని బయటకు పంపేంతవరకు డిపో ముందు ధర్నా చేస్తామని చెప్పడంతో కొల్చారం పోలీసులు డిపో వద్దకు చేరుకొని నిరుద్యోగ యువకులను సముదాయించి మీరు ఏమైనా మాట్లాడుకోవాల్సి ఉంటే మీ ఊరు పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని నిరుద్యోగ యువకులకు సముదాయించడంతో అక్కడి నుండి యువకులు వెళ్లిపోయారు.


# ఈ నెల 17 ఘనంగా విశ్వకర్మ విరాట్ యజ్ఞ మహోత్సవం





**యజ్ఞ మహోత్సవం బ్రోచర్ ఆవిష్కరణలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం అధ్యక్షులు పులిగిళ్ల శ్రీనివాసాచారి..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ శాంతినగర్‌లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం అధ్యక్షులు పులిగిళ్ల శ్రీనివాసాచారి అన్నారు.ఈ మేరకు భక్తులు,విశ్వకర్మ బంధువులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు శుక్రవారం శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పులిగిళ్ల శ్రీనివాసాచారి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించి సెలవును ప్రకటించిందని రాష్ట్రప్రభుత్వం సైతం అధికారికంగా సెలవు ప్రకటించాలన్నారు.విరాట్ విశ్వకర్మ సృష్టికర్త అని,అలాంటి సృష్టికర్త మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ జీవితాన్ని గొప్పగా సాగించాలన్నారు.విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలను సైతం నిర్వహించనున్నట్లు వివరించారు. అందులో భాగంగా ఉదయం 7 గంటలకు విశ్వకర్మ పూజ,విశ్వకర్మ యజ్ఞం మహాసభ మహాప్రసాద వితరణ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మేరకు కులబాంధవులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులిగిళ్ల శ్రీనివాసాచారి,దేవాలయ కమిటీ సభ్యులు పులిగిళ్ల జ్ఞానేశ్వర్‌చారి,ఆలయ ప్రధాన కార్యదర్శి కాసోజు మాధవాచారి రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి రవీంద్రచారి,మారోజు నరేంద్రచారి వెంకటస్వామి చారి విశ్వకర్మ యువజన సంఘం అధ్యక్షులు సిహెచ్ జగన్‌మోహన్ చారి యజ్ఞకమిటీ అధ్యక్షులు వడ్ల ఆంజనేయులుచారి ప్రధాన కార్యదర్శి సిహెచ్ దిలీప్ చారి,కార్య



నిర్వాహణ అధ్యక్షులు వైనోజు మహేష్‌చారి ఉపాధ్యాక్షులు పసునూరి చండీశ్వర్ అంతారం కృష్ణచారి,పులిగిళ్ల గోవింద్‌చారి గౌరోజు శ్రీధర్‌చారి కాసోజు విశ్వంచారి,కోశాధికారి సంతోష్‌చారి పులిగిళ్ల రమేష్‌చారి,నారోజు రాజేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





**ఉప్పల్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు,బస్తీల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా కొనసాగుతున్నాయి. బీరప్పగడ్డ,అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద,గణేష్ నగర్, బీరప్పగడ్డ మస్జిద్ వెనకాల,ఆనంద్ నగర్,వెంకటేశ్వర కాలనీలోని చిల్కానగర్ గుట్టపై నెలకొల్పిన గణనాధుల మండపాలను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ మహమ్మద్,ఫోటో బాలు బింగి శ్రీనివాస్ శ్యామ్ బాలు బంటి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**రామాయంపేట,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వయికుంట వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం సందర్శించి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నిమజ్జనం శాంతియుతంగా,సాఫీగా జరిగేలా మున్సిపల్ అధికారులు,పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రధాన రహదారుల గుండా నిమజ్జనానికి వెళ్లే వినాయక విగ్రహాల ర్యాలీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి,రాకపోకలు అంతరాయం కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్‌కు తగు సూచనలు ఇస్తూ, సర్వయికుంట చెరువులో జరిగే నిమజ్జన



కార్యక్రమాల సందర్భంగా ప్రజాప్రతినిధులు కూడా చొరవ తీసుకొని భద్రతా చర్యలకు సహకరించాలని ఆయన కోరారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో మండల తహసీల్దార్ రజనీకుమారి,మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్య మున్సిపల్ వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు సుప్రభాతరావు,బెజవాడ నాగరాజు,చింతల యాదగిరి చింతల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పర్యటన కేంద్రంగా మారిన మాల్కా చెరువు మత్తడి..



**నిజాంపేట,సెప్టెంబర్05(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు స్థానిక మల్కాచెరువు మత్తడి దూకుతుంది.ఈ వర్షాలకు 15 రోజుల్లో నుండి మత్తడి దూకడంతో మత్తెడ పర్యాటక కేంద్రంగా మారడంతో స్థానిక గ్రామ ప్రజలతోపాటు వివిధ గ్రామాల ప్రజలు మత్తెడా వద్దకు వచ్చి సెల్ఫీలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. వరుసగా 15 రోజుల నుండి మత్తెడ దూకడంతో రైతులు ఆనందంగా ఉన్నారు.ఈ సంవత్సరం యాసంగి పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు.

## గణపతి లడ్డును కైవసం చేసుకున్న మాజీ మండల అధ్యక్షుడు..



**నిజాంపేట,సెప్టెంబర్05(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం మైసమ్మ గల్లీలో వినాయక నవరాత్రులలో పూజలు అందుకున్న లడ్డును మాజీ మండల అధ్యక్షుడు బక్కన్నగారి మంజుల లింగంగౌడ్ రూ.5018లకు కైవసం చేసుకున్నారు.ఆ గణపతి కృపాకటాక్షాలు ఆ కుటుంబంపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మైసమ్మగల్లి నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవం గురువు...

**రవి కుమార్**







**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్ళగడ్డ శివబాగ్ ప్రాంతంలోని న్యూజెన్ హైస్కూల్ లో ప్రిన్సిపల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్(ట్రస్మా) ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు,న్యూజెన్ హైస్కుల్స్ కరస్పాండెంట్ రవి కుమార్ కాపూరి పాల్గొని డా.సర్వేపల్లి రాధాకృషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చిన్నారులు ప్రిన్సిపల్ స్వేతా కాపూరి,న్యూజెన్ హైస్కుల్స్ కరస్పాండెంట్ రవికుమార్,కాపూరిలను సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవం గురువు అన్నారు.భారతీయ సంప్రదాయంలో గురువుకు గల ప్రాధాన్యత గణనీయమైనదని,గురువు సమక్షంలో నేర్చుకునే విద్య మనిషి జీవితానికి అర్ధాన్ని,పరమార్ధాన్ని చేకూరుస్తుందన్నారు.భారతీయ పురాణేతిహాసాలు సైతం పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తరువాత గురువు ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపాయని గుర్తు చేసారు.అందుచేతనే అవి గురువుకు దైవత్వాన్ని ఆపాదించి పెట్టాయన్నారు.

సూర్య తెలుగు దినపత్రిక
శనివారం 6 సెప్టెంబర్ 2025

# జిల్లాలోని కేజీబీవీలు ఉత్తమ విద్యా ప్రమాణాలకు ఆదర్శం







కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట,సెప్టెంబర్05(సూర్యరేఖ)** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం రామాయంపేట కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టర్ తరగతి గదులు, వంటశాల,హాజరు పట్టిక,మధ్యాహ్న భోజన నాణ్యత,వసతి గదులు,ఫర్నిచర్,పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలనీ,శుద్ధమైన త్రాగునీరు తప్పనిసరిగా అందించాలని ఆయన సూచించారు. తరగతులను సందర్శించిన కలెక్టర్,విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాసం,బోధన పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ మాట్లాడుతూ..."పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎంతో గొప్ప బాధ్యత నిర్వర్తిస్తున్నారు. జిల్లాలోని కేజీబీవీలు విద్యా ప్రమాణాల్లో ఆదర్శంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి సగర గణనాథుడు..







**రామయంపేట,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని చిత్తారమ్మ దేవాలయం ఆవరణలో సగర సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు,భజనలు, కీర్తనలు,సాంస్కృతిక కార్యక్రమాలతో దేవాలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. వినాయక మండపంలో ప్రతిరోజూ వందలాది మంది భక్తులు హాజరై గణనాథుని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం భజన బృందాల కీర్తనలతో భక్తిరసపరివాహం అలరించింది. నవరాత్రి ఉత్సవాల అనంతరం శుక్రవారం వినాయక విగ్రహాన్ని భక్తుల ఊరేగింపుతో గంగమ్మ చెంతకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. సాంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా నిమజ్జన శోభాయాత్ర జరగనుంది. ఈ శోభాయాత్రలో సిద్దిపేట చౌరస్తాలో ఉన్న శ్రీభగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఈ శోభాయాత్ర సగరులు నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సగరులు పాల్గొన్నారు.

# మెదక్ తై బజార్ నిర్వాహకుడి అక్రమ వసూళ్లు..గిరిజన వృద్ధ మహిళపై దాడి..



**మెదక్ టౌన్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)**మెదక్ పట్టణ తైబజార్ నిర్వాహకుడి అక్రమ వసూళు,దౌర్జన్యాలు మళ్ళీ వెలుగులోకి వచ్చాయి. గురువారం సాయంత్రం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన హుగ్లీ అనే గిరిజన వృద్ధ మహిళపై నిర్వాహకుడు పోచేందర్ దాడి చేసి గాయపరిచాడు. వివరాల్లోకి వెళ్తే హుగ్లీ కొద్దిపాటి బీరకాయలను అమ్మడానికి మార్కెట్‌కు రాగా,నిర్వాహకుడు ముందుగానే డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. "ఇప్పుడే వచ్చాను,గిరాకీ వచ్చిన తర్వాత ఇస్తాను" అని ఆమె చెప్పగానే ఆగ్రహించిన పోచేందర్,మహిళ ముక్కుపై బలంగా కొట్టి రక్తగాయానికి గురి చేశాడు. ఈ ఘటనలో ఆమె ముక్కుపుడక కూడా పోయింది. బాధితురాలు కన్నీటి పర్యంతమై నిర్వాహకుడిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతిరోజూ ఇదే తరహా వేధింపులు కొనసాగుతున్నాయని మార్కెట్‌లోని చిన్న వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "గంపకు 10-20 రూపాయల వసూలు మాత్రమే నిబంధనగా ఉన్నా రెండింతలకు పైగా వసూలు చేస్తున్నారు. ఆలస్యం చేస్తే తక్కెడలు బాట్లు లాక్కుంటారు. ఎవరు ప్రశ్నించినా కొడతాడని వారు ఆరోపించారు. ఈ సంఘటనను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధిని కూడా పోచేందర్ అవమానిస్తూ "నువ్వు ఏం చేస్తావ్" అంటూ దురుసుగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై స్పందించిన మెదక్ మున్సిపల్ కమిషనర్, "ప్రస్తుతం గణేష్ నిమజ్జనం పనుల్లో ఉన్నాను. ఈ విషయమై మార్కెట్ కాంట్రాక్టర్ని పిలిపించి వివరణ కోరతాను" అని తెలిపారు. ఇకపోతే,పోచేందర్ మార్కెట్ టెండర్ పొందినప్పటి నుంచి కూరగాయలు,పూలు,పళ్ళు అమ్ముకునే వాణిజ్యదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. గిరిజన మహిళపై జరిగిన ఈ దాడి మార్కెట్‌లో ఆగ్రహం రగిలిస్తోంది. "ఇలాగే కొనసాగితే మేము మార్కెట్లో అమ్మకాలు నిలిపివేస్తాం" అని వ్యాపారులు హెచ్చరించారు.

## ఉప్పల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని నిర్వహించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆవిఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. మిత్ర ఫ్రెండ్స్ రెడ్డిగారి దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో పవన పుత్ర ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉప్పల్ బుర్జు వద్ద ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నా రజిత పరమేశ్వర్ రెడ్డిఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

## సరాఫ్ బజార్ లో 40 ఏళ్ల సమస్య పరిష్కారం..



**నారాయణపేట,సెప్టెంబర్05 (సూర్యరేఖ)** నారాయణపేట పట్టణం సరాఫ్ బజార్ లో ఉన్న100 కెవిఏ ట్రాన్సఫార్మర్ మీద ఓవర్ లోడ్ పడి,ప్రతి దినం కరెంటుకోతలతో ప్రజలు ఇబ్బందులకు ఉగురవుతున్నారు..ఆ సమస్యను స్థానికులు ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి దృష్టికి తీసుకు రాగా ఎమ్మెల్యే చొరవతో శుక్రవారం 315 కెవిఏ ట్రాన్సఫార్మర్ ను ఏర్పాటు చేశారు. అలాగే రోడ్డుపై ఒకే వైపే స్తంభాలు వైర్లను ఏర్పాటు చేయడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన 315 కె.విఏ,ట్రాన్సఫార్మర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణభట్టడ్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డి,ఆర్టీఏ మెంబెర్ పోషల్ రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ శరణప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్,వెంకటేష్ గౌడ్,మంజునాథ్,ఏఈ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.46 వేలకు లడ్డును దక్కించుకున్న యామ మనోహర్ పల్లవి దంపతులు..

లక్కీడ్రాలో స్వామి వారి వెండి విగ్రహాన్ని దక్కించుకున్న అమూల్యశ్రావణ్ దంపతులు..





**మేడ్చల్,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కేఎల్ఆర్ నగర్ లో గల రోడ్ నెంబర్ 7లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమర్జనం సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో యామ మనోహర్ పల్లవి దంపతులు రూ.46వేలకు స్వామివారి లడ్డును దక్కించుకున్నారు. లక్కీడ్రాలో స్వామి వారి వెండి విగ్రహాన్ని అమూల్య శ్రావణ్ దంపతులు దక్కించుకున్నారు. రోడ్డు నంబర్ 7లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్వామి వారి వెండి విగ్రహాన్ని గురువారం సాయంత్రం నిర్వహించిన లక్కీ డ్రాలో అమూల్యశ్రావణ్ దంపతులు స్వామి వారి వెండి విగ్రహాన్ని సొంతంచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నవనీత,రాజేందర్ రెడ్డి,శివ,అనురాధ రామలక్ష్మి, మౌనిక శోభ,శ్యామల, గాయత్రి,అనిత,అమూల్యతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి భారీ గణనాథుడు







**నిజాంపేట,సెప్టెంబర్05(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం వినాయక ఉత్సవ కమిటీ రెండవ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన భారీ గణనాథుని నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు ట్రస్స్ లైటింగ్ ఏర్పాటుతో ఆకర్షణగా నిలిచింది.గ్రామస్తులు భారీ వినాయకుని వద్దకు చేరి సెల్ఫీలు దిగుతూ వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు.అలాగే లైటింగ్స్ డిజె సౌండ్ తో యువకుల నృత్య ప్రదర్శనలు మహిళలు కోలాటం బతుకమ్మ ఆటపాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం భారీ గణపతి లడ్డూను గ్రామ యువకుడు మావురం బొట్టు రాజు రూ.26 వేలకు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న ఈ లడ్డూను ఉత్సవ కమిటీ సభ్యులు బొట్టు రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తొమ్మిది రోజులు విశిష్ట పూజలు అందుకున్న గణనాథుని శోభాయాత్రగా తరలి స్థానిక మల్కా చెరువులో గంగమ్మ ఓడిలోకి తరలించామన్నారు. ప్రతి సంవత్సరం లడ్డు వేలంపాట జరిపి వచ్చిన డబ్బులను గ్రామంలోని పురాతన ఆలయాలను పుననిర్మాణానికి కేటాయిస్తున్నామని,ఈ సంవత్సరం వచ్చిన లడ్డు డబ్బులను కూడా ఆలయాలకు కేటాయిస్తామని తెలిపారు.ఆ విగ్నేశ్వరుని దయవల్ల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల గౌడ్,ఉత్సవ కమిటీ సభ్యులువెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,బజార్ రంజిత్ గౌడ్,మావురం రాజు,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నాయిని లక్ష్మణ్,శేఖర్,శివ,లాయర్ వెంకటేష్,రెడ్డిశెట్టి రవీందర్,రాకేష్,నవీన్ గౌడ్ అజయ్ గౌడ్,వినయ్ గౌడ్,బొట్టుమావురం రాజు నగేష్,లైన్మెన్ రమేష్,నాయిని వెంకటేశం, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**ఉప్పల్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నారు.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ కమ్యూనిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.ప్రత్యేక పూజ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్ హెచ్ఎండీఏ మాజీ కమిషనర్ చిరంజీవులు నాంపల్లి కోర్టు సెషన్ జడ్జ్ సాయి భూపతి మేకల మధుసూదన్ రెడ్డి, ఉప్పల్ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ



ప్రతిమా సోహ,డీఈ సుబ్బారావు ఏడిఈ దశరథ్, ఏఈ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ స్టాఫ్,పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని గణేష్ మండపం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీసభ్యులు కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# గణనాధుని కరుణతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)**గణనాధుని కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు బాలాపూర్ విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజ,హారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా మహా విఘ్నేశ్వరుడికి హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నేశ్వరుడి కృప కటాక్షలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధల తో లంబోదరుడు తమ పూజలను నిర్వహిస్తున్నారన్నారు.తెలంగాణవ్యాప్తంగా లడ్డు అంటే బాలాపూర్ అంటే లడ్డు అనే విధంగా ప్రఖ్యాతిగాంచిన బాలాపూర్ గణనాథుడు స్వామి వారి చల్లని ఆశీస్సులతో దీవెనలతో దేశం శాంతి,సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ప్రజలందరూ




అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురువు లేని విద్య గుడ్డి విద్య..

గురు పూజోత్సవంలో కే.శ్రీరామ్ రెడ్డి,వై.శ్రీధర్,లు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** గురువు లేని విద్య గుడ్డి విద్య అని కే.శ్రీరామ్ రెడ్డి,వై. శ్రీధర్,లు అన్నారు.గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని యోగా గురుజీ మూల్చన్ శర్మ పుట్టినరోజు ప్రతి సంవత్సరము పుట్టినరోజున జరుపుకుంటామన్నారు.20 సంవత్సరాల నుంచి ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ అగ్రికల్చరల్ రాజేంద్రనగర్లో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఉచితంగా యోగ నేర్పుతూ ఎంతోమంది ఆరోగ్యాలను మెరుగుపరచడం జరిగిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ గురూజీతో యోగా నేర్చుకుని ఆయన సలహాలతో ఆహార నియమాలను మార్చుకొని ఆరోగ్యం కాపాడుకున్న వారు చాలా మంది ఉన్నారన్నారు.కావున సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజు గురుదక్షిణ రూపంలో ఎవరికి వారు తోచినంత అది ఇంకా సహాయం చేసి రుణం తీర్చుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో డి.దర్శనం రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,బాల్రెడ్డి,సుధీర్ సాహెూ,ఆశిష్, అజిత్ సింగ్,మణిదీప్ వైతృప్తి పటేల్ జి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన అధ్యాపకులను అభినందించిన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్,సెప్టెంబర్05(సూర్యరేఖ)**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులను ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అభినందించారు.హైదరాబాద్ నగరంలోని శిల్పకళా వేదికలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. విశ్వవిద్యాలయం నుంచి అవార్డు పొందిన వారిలో డాక్టర్. జె.హేమంత్ కుమార్ డాక్టర్.వై.ప్రవీణ్ కుమార్,డాక్టర్.వి. హేమలత, డాక్టర్. జె.రాజేందర్ డాక్టర్. జె.సాయి ప్రసాద్ ఉన్నారు.సుమారు 10 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రే స్వయంగా పాల్గొన్న ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించడం అభినందనీయమని ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య అన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు అనారోగ్యంతో ఆశవర్కర్ మృతి..

రూ.10 లక్షల పరిహారం అందించాలి సిఐటియు డిమాండ్..




**రామాయంపేట, సెప్టెంబర్ 05 (సూర్యరేఖ)** ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్యంతో ఆశ వర్కర్ మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఆశవర్కర్ పుష్ప గత నెల రోజుల క్రితం కాలుకు గాయం కాగా సరైన చికిత్స అందక తీవ్ర అనారోగ్యం పాలై శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఆధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ...ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన ఆశవర్కర్ పుష్ప కుటుంబానికి పది లక్షల రూపాయల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పుష్ప మృతి వార్త తెలుసుకున్న ఆమె ఆశ వర్కర్ల యూనియన్ ప్రతినిధులతో కలిసి ఆమె నివాసానికి చేరుకుని మృతురాలికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.ఆశా వర్కర్ల యూనియన్ తరపున క్వింటాలు బియ్యం అందజేసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.అరకోర వేతనాలతో ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి వారికి కనీస వేతనాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పద్మ,లక్ష్మి మమత పావని,అనిత,స్వర్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకే కాక తోటి ఉపాధ్యాయులకు ప్రేరణ కావాలి



జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.



**నారాయణపేట,సెప్టెంబర్05 (సూర్యరేఖ):** జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై, అంకితభావంతో బోధనలో ప్రతిభ కనబరిచిన 51 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..."ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు,వారు పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా,పిల్లల్లో క్రమ శిక్షణ, నైతిక విలువలు,సమాజానికి ఉపయోగపడే గుణాలు నాటుతున్నారు.ఈ రోజు సత్కరించబడిన ఉపాధ్యాయులు కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండతోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవాలిఅన్నారు.ఆమె ఇంకా "ఇటీవలి పదవతరగతి ఫలితాల్లో జిల్లా మెరుగైన స్థానం సాధించింది.ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)అమలులో మా జిల్లా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇవన్నీ ఉపాధ్యాయుల కృషి వల్లే సాధ్యమయ్యాయి ఇలాంటి స్ఫూర్తిని ఇకముందు కొనసాగించాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నరసింహ పిఎస్ హెచ్ఎం కున్సీలను ప్రస్తావిస్తూ "జిల్లాకు ఇలాంటి గౌరవం తెచ్చిన ఉపాధ్యాయులు మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తారు" అని ప్రశంసిం చారు.అదనంగా ఈ సందర్భంగా ఎస్సిఈఆర్టి గుర్తించిన ఎనిమిది బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాలలకు మంచి పుస్తకం వారి సౌజన్యంతో ఆలోకి ఫౌండేషన్ నుండి పదివేలరూపాయల విలువైన" గిఫ్ట్-ఏ -లైబ్రరీ"ని అందించడం విశేషంగా నిలిచింది.కలెక్టర్ మాట్లాడుతూ... "విద్యా రంగం వేగంగా మారిపోతోంది.డిజిటల్ లెర్నింగ్,ప్రాజెక్ట్ ఆధారిత బోధన పద్ధతులు సృజనాత్మక తరగతిగది కార్యక్రమాలు ఉపాధ్యాయులు తప్పనిసరిగా అమలు చేయాలి. ప్రభుత్వంచే అందిస్తున్న వనరులను సద్విని యోగం చేస్తే జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి చేరతాయి"అని సూచించారు.ఈ సందర్భంగా వేదికపై జీహెచెం భాగ్యలక్ష్మి జీహెచెం శంకరయ్య ప్రసంగించి ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. జిల్లా విద్యా అధికారి గోవిందరాజు మాట్లాడుతూ.. "ఉపాధ్యాయులు పిల్లల మనసుల్లో నిలిచి పోయేలా బోధన చేయాలి. బోధనవిద్యార్థులకు జీవితాంతం గుర్తుండేలా వారికి మార్గదర్శకత్వం చూపేలా ఉండాలి"అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు నాగార్జున రెడ్డి,శ్రీనివాస్ యాదయ్యశెట్టి,సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, ఉపాధ్యాయ సంఘాలప్రతి నిధులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ . ఉపాధ్యాయుల సేవలకులభించిన గుర్తింపు మాకు మరింత ఉత్సాహం,బాధ్యతను పెంచుతోంది"అని అభిప్రాయపడ్డారు.సత్కారం పొందిన ఉపాధ్యాయులు..ఈ గౌరవం మా కోసం ప్రేరణ విద్యార్థుల అభ్యాస అభివృద్ధికే కాక,తోటి ఉపాధ్యాయులను ఉత్తేజ పరిచేలా కృషి చేస్తాం" అని తెలిపారు.కార్యక్రమంలో ప్రసంగాలతో ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతను తెలియజేస్తూ,వేడుక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.చివరగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉపాధ్యాయు లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ"మీ కృషి వల్లనే రేపటిసమాజం జ్ఞానసమా జంగా రూపు దిద్దుకుంటుంది"అని అన్నారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో మనుబోతుల కొమురయ్య వర్ధంతి వేడుకలు





**మందమర్రి,సెప్టెంబర్05(సూర్యరేఖ)** ఉద్యమాలే ఊపిరిగా..ప్రజా కార్మిక పోరాటాలే శ్వాసగా.. పోరాట స్ఫూర్తిని రగిలించిన యోధుడు కామ్రేడ్ మనుబోతుల కొమురయ్యకు జోహార్లు అర్పిస్తూ ఏరియా ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మందమర్రి ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో,కేకే 5గని,కేకే ఓసి, ఏరియా వర్క్ షాప్,డిపార్ట్మెంట్లలో మనుబోతుల కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయుసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,లు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఖమ్మం జిల్లా ఇల్లందులో బొగ్గు గని కార్మిక కుటుంబంలో 1928 జూన్ 12న జన్మించిన మనుబోతుల కొమరయ్య,ఇల్లందులో విద్యను అభ్యసించిన రోజుల్లోనే కార్మికోద్యమాలకు ఆకర్షితుడై "ఉబ్బ" నాయకత్వంలో జరిగిన సమ్మె సందర్భంగా ముద్రించిన కరపత్రాలు సాహిత్యం చదివి కార్మిక పోరాటాల పట్ల అవగాహన పెంచుకొని ఉద్యమాలకు ఆకర్షితుడై చదువుకు స్వస్తి చెప్పి కామ్రేడ్ దేవూరి శేషగిరిరావు స్ఫూర్తితో పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. 1940లో కొత్తగూడెం మెయిన్ వర్క్ షాప్ లో-టర్నర్-గా సింగరేణి ఉద్యోగంలో చేరి కార్మిక వర్గ పోరాటాలను నిర్మించి ముందుకు సాగారన్నారు.ఎన్నో అవరోధాలు నిర్బంధాలు ఎదురైనప్పటికీ మడమ తిప్పకుండా కార్మిక వర్గ ప్రయోజనాలపై సమరం సాధించాడు. కొమురయ్య సింగరేణిలో కార్మిక సంఘం నిర్మించి. కార్మికుల అందరిని ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సంకల్పంతో 1942 మే1న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించిన వారిలో ఒకరిగా యూనియన్ ద్వారా కార్మిక వర్గ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి కొమరయ్య అని, యూనియన్ ద్వారా పోరాట స్ఫూర్తిని రగిలించిన యోధుడిగా తన ఇంటి పేరే యూనియన్‌గా మారి యూనియన్ కొమరయ్యగా మారిన మహెూన్నతుడు మన మనబోతుల కొమరయ్య అని ఆయన కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు.వేజ్ బోర్డు శాశ్వత సభ్యునిగా కోల్ ఇండియాలో లేని అనేక హక్కులను సింగరేణి కార్మికులకు సాధించి పెట్టిన ఘనత కొమురయ్యకే దక్కుతుందన్నారు. సింగరేణి కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్,పెన్షన్ సాధించడంతో పాటు సింగరేణినీ బిఐఎఫ్ఆర్ పరిధి నుండి కాపాడడంతో పాటుతో కార్మికుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని సింగరేణి ఉన్నన్ని రోజులు కొమురయ్య పేరు సంస్థలో చిర స్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం,పెద్దపెల్లి బానయ్య,ఎగ్గేటి రాజేశ్వరరావు ముల్కలపెల్లి వెంకటేశ్వర్లు,గోపతి సత్యనారాయణ సివి రమణ, సాధనవేణి ప్రభాకర్,పిట్ కార్యదర్శులు మర్రి కుమారస్వామి ప్రేమ్ లాల్ పారిపెల్లి రాజేశం,కలువల శ్రీనివాస్ కే ఓదెలు నాయకులు కన్నం వేణు,రాజేశ్ కుమార్ యాదవ్ ఎస్.కొండయ్య,కాసం సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్ రాజేందర్ సదానందం,ఎస్.లక్ష్మణ్, విక్రమ్ సింగ్,హేమ చందు,కోటయ్య,మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం..




**రామాయంపేట,సెప్టెంబర్05(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు డా.సర్వేపల్లి రాధాకృషన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రమ జిల్లా ఉత్తను ప్రధానోపాధ్యాయురాలిగా ఎంపికైనందున ఉపాధ్యాయలందరూ తనను అభినందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.శిథిలావస్థలో ఉన్న పాఠశాలను వదిలి అద్దె భవనంలో పాఠశాల కొనసాగుతున్న సమయంలో రమ ఎంతో శ్రమకోర్చి పాఠశాల ను నూతన భవనంలా మార్చి సైన్స్ ల్యాబ్ గ్రంథాలయం విద్యార్థులకు టాయిలెట్స్ వంటి సదుపాయాలను కల్పించారని ఉపాధ్యాయులు అభినందించారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయలకు వివిధ రకాల పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన ఉపాధ్యా యులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రమ,ఉపాధ్యాయులు రాధిక కవిత రజిత,రిచిక మధురిక,సత్యవతి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు..



**రామాయంపేట,సెప్టెంబర్05 (సూర్యరేఖ)** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో జీఎస్టి తగ్గింపు నిర్ణయం తీసుకోవడం హర్షిస్తూ రామాయంపేట మండల బిజెపి అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ సర్కిల్ వద్ద బిజెపి నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ... జీఎస్టి తగ్గింపు పేద మధ్యతరగతి కుటుంబాలకు నిత్యవసరాలు వైద్య విద్య మరియు రైతులకు ఆటోమొబైల్స్ మరియు జీవిత బీమా తదితర వినియోగంపై తగ్గించడం దసరా దీపావళి కానుకగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,శ్యామ్ చారి,యువమోర్చా అధ్యక్షులు శేఖర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగయ్య కాసుల స్వామి, భూత్ అధ్యక్షులు రమేష్,శ్యామ్ చారి,కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగయ్య,యువ మోర్చా నాయకులు శేఖర్ భూత్,అధ్యక్షులు రమేష్,కటికే కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ కోలి ముదిరాజ్ సమాజ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుర్ర మహేందర్ ముదిరాజ్..




**ఉప్పల్,సెప్టెంబర్ 05 (సూర్యరేఖ)** అఖిల భారతీయ కోలి ముదిరాజ్ సమాజ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుర్ర మహేందర్ ముదిరాజ్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా రామంతపూర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కేహనుమంతరావు,కార్యదర్శి వెంకట్ నారాయణ,లకు ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు.ముదిరాజులు అంతా ఒకటై రాబోయే ఎన్నికల్లో 15 శాతం ఏ పార్టీ కేటాయిస్తే ఆ పార్టీకి పనిచేయాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చెప్పిన మాటను నిలుపుకోవాలని ఆయన కోరారు.రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ముదిరాజ్, లకు 15 శాతం సీట్లను కేటాయిం చాలని ఆయన కోరారు.ముదిరాజుల కోసం తన వంతు సహకారాలు అందిస్తారని మహేందర్ ముదిరాజ్ తెలిపారు.50 నుంచి 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు మేమెంత మాకంత నినాదంతో ముందుకు సాగుతున్నామని,రాబోయే రోజుల్లో బీసీడీ నుంచి ఏలోకి ముదిరాజులను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షాన ముదిరాజులంతా ఏకమై ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు .

# గణేష్ నిమజ్జనం పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి





**గణేష్ నిమజ్జనానికి ప్రతీష్ట బందో బస్తు ఏర్పాటు..**
**గణేష్ శోభయాత్ర సీసీ కెమెరాల నిగనిడలో జరుగుతుంది..**
**నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య**

**నారాయణపేట,సెప్టెంబర్05 (సూర్యరేఖ):** గణేష్ నిమజ్జనం పూర్తయ్య వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ ఎన్.లింగయ్య తెలిపారు.శుక్రవారం సాయంత్రం శిలా గార్డెన్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తు కొచ్చిన పోలీసు అధికారులుసిబ్బందికి డిఎస్పీ భద్రతా పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా కేంద్రంలో సుమారు 120 గణపతులు నిమజ్జనానికి ఉన్న సందర్భంగా గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూడాలని,ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని ఈ రెండు రోజు బాగా కష్టపడి బాగా పని చేయలని అధికారులకు సూచించారు.గణేష్ నిమజ్జన సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం పూర్తి అయ్యే వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూవిధులుని ర్వర్తించాలని తెలిపారు.గణేష్ రూట్ మార్గ నుండి కొండారెడ్డి పల్లి చెరువు వరకు అధునాతన సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. విధుల్లో ఉండే పోలీస్ లు అలసత్వం వహించరాదని,గణేష్ ఊరేగింపు స మయంలో వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. విధుల్లో ఉండే పోలీసులు తమ కేటాయించిన ప్రదేశంలో అప్రమత్తంగా ఉంటూ సంయమనం పాటించాలని తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని డిఎస్పీ తెలిపారు.జిల్లా కేంద్రంలో గణేష్ ని మజ్జనంలో అదనపు ఎస్పి-01, డిఎస్పీలు- 02,సిఐలు- 03,ఎస్ఐలు-15,ఏఎస్ఐ లు,హెచ్ సిలు పిసిలు,మహిళా పోలీసులు,హెూ మ్ గార్డ్స్,ఎన్ సి సి విద్యార్థులతో కలిపి మొత్తం 200 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీతెలిపారు. కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగాఉండాలని చెరువు దగ్గర చిన్న పిల్లలు,వృద్దులు,రాకుండ చూడాలని నిమజ్జనంసజా వుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సిఐలు శివశంకర్,సైదులు,ఎస్ఐలు వెంకటేశ్వర్లు, నరేష్ పురుషోత్తం శివశంకర్ గాయత్రి శిరీష టిఎస్ ఎస్పి ప్లటున్స్,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అంజనీ పుత్ర గణనాథుని నవరాత్రుల వేడుకలు






**ఆధ్యాత్మిక భావనలతో మంచిర్యాల జిలా కేంద్రంగా విరాసిల్లాలి..**
**డీసీపీ భాస్కర్**

**మంచిర్యాల,సెప్టెంబర్ 05(సూర్యరేఖ)** వినాయక చవితి నవరాత్రుల వేడుకల సందర్భంగా మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మికతకు పుట్టినిల్లుగా మారిందని శాంతియుతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవిలు మంచిర్యాల డీసీపీ భాస్కర్ ను ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా విరాసిల్లి శాంతి ఐక్యతతో పండుగలు నిర్వహించుకోవాల న్నారు. తెలంగాణ పండుగలు మన సంస్కృతికి సంప్రదాయాలకు అద్దం పడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ప్రతి పండుగను వేడుకగా నిర్వహించుకుని మధుర జ్ఞాపకాలుగా మలచుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ... వంద ఫీట్ల రోడ్డు వద్ద వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని,వారి సహకారం,ఆశీర్వాద బలంతో సేవాకార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విజయవంతంగా దూసుకు వెళు తున్నామన్నారు. అనంతరం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాతో ఘనంగా సత్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం,డైరెక్టర్,లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెగిన రోడ్డు..విద్యార్థుల అష్టకష్టాలు.!



**రామాయంపేట,సెప్టెంబర్5(సూర్య రేఖ)** ఇటీవలి వర్షాలు పల్లెల జీవన విధానాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి.రామాయంపేట మండలంలోని పర్వతాపూర్ వద్ద గ్రామాలను కలిపే ప్రధాన రహదారి వర్షాలకు ధ్వంసమై పూడ్చలేని గుంతలుగా మారింది.ఫలితంగా పర్వతాపూర్‌తో పాటు మరో రెండు గ్రామాల ప్రజలు రోజువారీ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా విద్యార్థులు పాఠశాల,కళాశాలలకు వెళ్లడం కోసం నిత్యం నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది.వర్షాల కారణంగా మట్టి,జారిపడే పరిస్థితులు,ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతుండటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాహనాల రాకపోకలకు పూర్తిగా ఆటంకం కలగడంతో రైతులు కూడా తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కి తీసుకెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు."ఇంకా వర్షాలు కురిస్తే ఈ రోడ్డు పూర్తిగా కుప్పకూలిపోతుంది. అప్పటివరకు మేము ఇబ్బందులు పడాల్సిందే. ప్రభుత్వం తక్షణం స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి" అని గ్రామస్థులు విన్నవిస్తున్నారు.గ్రామ ప్రజలు,విద్యార్థుల సమస్యపై అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వినాయక లడ్డును కైవసం చేసుకున్న పటేరీ రాము దంపతులు..



**రామాయంపేట,సెప్టెంబర్05(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని పాండ చెరువు కట్ట దత్తాత్రేయ స్వామి దేవాలయం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం లడ్డూ వేలంపాట కార్యక్రమం నిర్వహించారు.వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా ముగించిన అనంతరం నిర్వహించిన ఈ వేలంపాటలో పట్టేరి రాము దంపతులు రూ.9,100లకు లడ్డూను సొంతం చేసుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు లడ్డూను దంపతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకలను వీక్షించారు.

## రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారు..


**బీరప్పగారి గాలయ్య**




**నాంపల్లి,సెప్టెంబర్5(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని ది శ్లోక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృషన్ జయంతి పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి,గ్రేటర్ హైద్రాబాద్ ట్రాస్మా వర్కింగ్ ప్రసిడెంట్,విఘేశ్వరా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్యను శ్లోక స్కూల్స్ చైర్మన్ బిట్లా శ్రీనివాస్ రెడ్డి పాఠశాల బృంద శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బీరప్పగారి గాలయ్య మాట్లాడుతూ..టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లోని ఒక చిన్న పట్టణంలో జన్మించిన రాధాకృష్ణన్ ఒక విశిష్ట పండితుడుగా తత్వవేత్తగా రాజనీతిజ్ఞు డుగా పేరుగాంచారని,దీని ప్రభావం భారతదేశ విద్యా,రాజకీయ ప్రకృతి దృశ్యంపై లోతైన ముద్ర వేసిందన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత దేశ రెండవ రాష్ట్రపతిగా పనిచేశారనన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,డైరెక్టర్లు రతన్ ప్రకాష్ జైస్వాల్,ఎం.తిరుమల రావు,బి.అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలిన గణపయ్యలకు హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం





**మందమర్రి, సెప్టెంబర్5 (సూర్యరేఖ)** నవ రాత్రులపాటు పూజలు అందుకుని శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరిన గణనాధులకు పట్టణంలోని పాత బస్టాండ్ జయ శంకర్ చౌరస్తాలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,నిమజ్జనానికి తరలిన ప్రతి ఒక్క గణనాధుని వాహనానికి కొబ్బరి కాయ కొట్టి,ఆయా గణపతి కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి,నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను కమిటీ సభ్యులకు సూచించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ముందస్తుగా మండపాల కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశాలు సత్ఫలితాలను ఇచ్చాయి.సీఐ శశిధర్ రెడ్డి సారధ్యంలో ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం చక్కగా కృషి చేశారు.అలాగే నిమజ్జన కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ,ప్రభుత్వ అధికార యంత్రాంగం పోలీసు యంత్రాంగం,పురపాలక సంఘం,సింగరేణి,ఎలక్ట్రికల్ శాఖలు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జనం విజయవంతానికి కృషి చేశారు.

# ఓటీటీలో హారర్, కామెడీ సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా 'బకాసుర రెస్టారెంట్'.. ఆగష్టు 8న థియేటర్‌లోకి వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. ఎస్‌జే శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటించాడు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ ముఖ్యపాత్రల్లో నటించారు. 'బకాసుర రెస్టారెంట్' హారర్, థ్రిల్లర్, మైథాలజీ కాన్సెప్ట్‌తో స్టోరీ ఉంటుంది. అయితే, ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ కాలేదు. కానీ, ఓటీటీ ప్రేక్షకులకు నచ్చే ఛాన్స్ ఉంది. సెప్టెంబర్ 12న 'సన్‌నెక్స్ట్' (%ాబఅ చీశు%)లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటన వచ్చేసింది. మన స్నేహితుడు అనివార్య కారణాల వల్ల మనకు దూరమైతే ఎంతటి బాధ ఉంటుందో ఈ సినిమాలో చూపించారు. ఆపై కామెడీ ఎటూ ఉండటంతో ఓటీటీ ప్రేక్షకులకు మంచి కాలక్షేపాన్ని ఇచ్చే సినిమా అని చెప్పవచ్చు. పరమేశ్వర్(ప్రవీణ్) ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నలుగురు స్నేహితులతో కలిసి ఓ రూమ్‌లో ఉంటూ ఇష్టం లేకపోయినా డబ్బుల కోసం ఆ జాబ్ చేస్తుంటాడు. ఎప్పటికైనా ఓ రెస్టారెంట్ పెట్టాలనేది ఆయన కోరిక. ఓ సారి తన కోరికనే స్నేహితులతో పంచుకోగ.. డబ్బుల కోసం యూట్యూబ్ లో ఘోస్ట్ వీడియోలు చేద్దామని సలహా ఇస్తారు. అనుకున్నట్లే మొదటి వీడియో బాగా వైరల్ అవుతుంది. రెండో వీడియో కోసం ఓ హౌంస్ట్ హౌస్‌కి వెళ్తారు. అక్కడ వీరికి ఒక తాంత్రిక పుస్తకం దొరుకుతుంది. దాన్ని వాడి డబ్బులు సంపాదించుకోవాలనుకుంటారు. అందులో రాసి ఉన్నట్లుగా మంత్ర పూజ చేయగా.. నిమ్మకాయలోకి 200 ఏళ్ల క్రితం నాటి ఆత్మ వస్తుంది. ఆ ఆత్మకు ఆకలి ఎక్కువ. ఇంట్లో ఉన్న ఫుడ్ అంతా తినేస్తుంది. ఆ నిమ్మకాయలో ఉన్న ఆత్మను కట్టడి చేసేందుకు ప్రయత్నించగా.. పరమేశ్వర్ రూమ్‌లోకి వచ్చిన అంజిబాబు(ఫణి) శరీరంలోకి వెళ్తుంది. అంజిబాబు శరీరాన్ని ఆవహించిన ఆత్మను పొగొట్టేందుకు పరమేశ్వర్ గ్యాంగ్ చేసిన ప్రయత్నాలు ఏంటి? బక్క సూరి(వైవా హర్ష) ఎవరు? రెస్టారెంట్ పెట్టాలన్న పరమేశ్వర్ కోరిక నెరవేరిందా? లేదా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# భగత్ సింగ్ వేగం బాగుందయ్యా




ఎప్పుడు ఏ సమయంలో పవన్ కళ్యాణ్ బిజీ అవుతారో తెలియదు కాబట్టి తనకిచ్చిన బంగారం లాంటి డేట్లను వృథా చేయకుండా దర్శకుడు హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ ఏడాది విడుదల లేకపోయినా పోస్ట్ ప్రొడక్షన్ కి ఎక్కువ సమయం కేటాయించి ప్రమోషన్ల కోసం ప్రత్యేక ప్లానింగ్ లో ఉన్నట్టు ఇన్ సైడ్ టాక్. ఇటీవలే ఒక పాట షూట్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మొన్న పవన్ పుట్టినరోజుకి విడుదల చేసింది దాని స్టిల్లే. నిజానికి స్టెప్పుతో కూడిన చిన్న వీడియోని వదలాలనే ఆలోచన వచ్చిందట గాని ఓజి ఫీవర్ లో ఉన్న ఫ్యాన్స్ ని డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక పోస్టర్ తో సరిపెట్టారు.ఇప్పుడు మరో సాంగ్ కోసం రంగం సిద్ధమైపోయింది. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో శనివారం నుంచి దీని షూట్ మొదలుపెట్టబోతున్నట్టు సమాచారం. ఇందులో కూడా క్రేజీ నృత్య భంగిమలు ఉంటాయని తెలిసింది. హరీష్ శంకర్ ముందు పలు సవాళ్లున్నాయి. తేరి రీమేకనే ప్రచారం ఉస్తాద్ భగత్ సింగ్ హైప్ మీద తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిది ఒరిజినల్ కథని ఆయన చెబుతున్నారు కానీ తెరమీద చూశాక తప్ప అభిమానులు నమ్మలేని పరిస్థితి. ఇదలా ఉంచితే హైప్ లో పీక్స్ ని చూసిన ఓజి తర్వాత వస్తున్న సినిమాని హరీష్ శంకర్ డైరెక్ట్ చేశారు. సో ఆ హిట్టుని హీటుని అదే రీతిలో కొనసాగించాలి. అందుకే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండేలా స్క్రిప్ట్ లో పలు మార్పులు చేసుకున్న హరీష్ శంకర్ మీద గబ్బర్ సింగ్ రేంజ్ విజయం ఇవ్వాల్సిన అతి పెద్ద బాధ్యత నెత్తి మీద ఉంది. ఇవి కాకుండా మిస్టర్ బచ్చన్ చేసిన గాయం పెద్దదే. రవితేజకో మర్చిపోలేని హిట్టు పడుతుందనుకుంటే పెద్ద డిజాస్టర్ దక్కింది.



# హైప్ పెంచుతున్న హీరోయిన్ పోస్ట్

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ చిత్ర శుక్ల 'దక్ష' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెడికల్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మంచు లక్ష్మీ ప్రసన్న, సిద్ధిఖీ, కలెక్షన్ కింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహిత మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డైమండ్ రత్నబాబు అందించిన కథతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విశ్వంత్, మహేష్, విరేన్, తంబి దొరై, సముద్రఖని, కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మంచు ఎంటర్టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అచ్చు రాజమణి సంగీతం అందిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ హీరోయిన్ చిత్ర శుక్ల పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆమె 'మిథిలా' పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ చిత్ర ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "మిథిలా ముఖం అమాయకంగా కనిపిస్తుంది. కానీ మీరు తెలుసు అనుకున్న.. ప్రతి దాన్ని బద్దలు కొట్టే రహస్యాలతో ఆమె పాత్ర ఉండబోతుంది. ప్రపంచంలో సున్నితమైన స్వరంతో ఉంటుంది. కానీ ఆమె సైలెన్స్‌ను బలహీనతగా పొరపాటు పడకండి. నియమాలను తిరగరాయడానికి 'దక్ష' మీ ముందుకు వస్తోంది" అనే క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది.

# ఓనం స్పెషల్.. దిల్ రాజు భార్య చీరకట్టులో మెరిసిపోయిందిగా..!

ఈ ఏడాది సెప్టెంబర్ 5న మూడు పండుగలు ఒకేసారి రాగా, దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. నేడు ఉపాధ్యాయ దినోత్సవం, మిలాద్-ఉన్-నబి, కేరళ రాష్ట్రంలో ఓనం.. ఈ మూడు వేడుకలు ఒకే రోజు రావడం విశేషం. ఇందులో ఓనం పండుగ కేరళలో చాలా ఫేమస్. కేరళలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగని మలయాళీలు చాలా సంతోషంగా జరుపుకుంటారు.అయితే ఈ పండుగ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు భార్య తేజస్వినీ ఎంతో అందంగా ముస్తాబై సోషల్ మీడియాలో మెరిసింది. కేరళ ట్రెడిషనల్ వైట్ అండ్ గోల్డ్ చీరకట్టులో తేజస్వినీ ఆకట్టుకుంది. తన పండుగ లుక్ ఫొటోలు సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ, అందరికీ "ఓనం శుభాకాంక్షలు" తెలిపింది. ఓనం పండుగను పురస్కరించుకుని పలువురు సినీ ప్రముఖులు కూడా బ్యూటీఫుల్ మూమెంట్స్ ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటున్నారు. తేజస్విని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. "అందం అంటే ఇదే", "సింపుల్ అండ్ ఎలిగెంట్", "మలయాళ అమ్మాయి అనిపిస్తోంది" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. గతంతో పోలిస్తే తేజస్వినీ ఇప్పుడు సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా మారింది. తన పర్సనల్ మరియు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తరచూ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటోంది. ఓనం అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, అది కేరళ సంస్కృతి, సంప్రదాయం.ఇది మహాబలి చక్రవర్తి ఆగమనాన్ని స్వాగతించే సందర్భం. సంప్రదాయ వస్త్రధారణ, పూకలం (పూల ముగ్గులు), సద్య (విందు భోజనం)లతో మలయాళీలు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ విధంగా, దిల్ రాజు భార్య తేజస్వినీ తన ట్రెడిషనల్ లుక్‌తో ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతంలో ఎక్కువగా భర్త దిల్ రాజు, తనయుడు అన్వి రెడ్డితో కలిసి దిగిన ఫోటోలు లేదా వీడియోలు షేర్ చేసేది తేజస్విని. కానీ ఇప్పుడు ఆవిడ పర్సనల్ ఫోటోలు ఎక్కువగా షేర్ చేస్తున్నారు.అవి తెగ వైరల్ అవుతున్నాయి.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,